## గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ గుడిసేవ శ్యామ్ ప్రసా

## క్రిమినల్ అప్పీలు నెంబర్ : 1743/2018

**తీర్పు:**

గౌరవనీయులైన X స్పెషల్ మేజిస్ట్రేట్, కూకట్ పల్లి, సైబరాబాద్, రంగారెడ్డి జిల్లా సి.సి.నెం.258/2017 కేసులో 25-04-2018వ తారీఖున ఇవ్వబడిన తీర్పు నుండి ఈ క్రిమినల్ అప్పీలు ఉత్పన్నమైనది.

అప్పీలుదారే ఫిర్యాదుదారుగా సిఆర్.పి.సి. యొక్క సెక్షనులు 190 మరియు 200 క్రింద గౌరవనీయులైన X వ స్పెషల్ మేజిస్ట్రేట్, కూకట్ పల్లి, సైబరాబాద్, రంగారెడ్డి జిల్లా వద్ద ప్రతివాది నెం.1/ నిందితునికి వ్యతిరేకముగా నెగోషియబుల్ ఇన్స్ట్రు మెంట్స్ చట్టం, 1881 యొక్క సెక్షన్ 138 కింద అతను నేరము చేసెనని ఆరోపిస్తూ, ఒక ఫిర్యాదును దాఖలు చేసెను.విచారణ సమయంలో, పి.డబ్ల్యూ.1 యొక్క సాక్ష్యం రికార్డు చేయబడినది, మరియు కేసు ప్రతివాదము సాక్ష్యం కోసం రాబోవుచున్నది మరియు 25-04-2018వ తారీఖున ఫిర్యాదుదారు హాజరు కాలేదు, మరియు అతని తరపున ప్రాతినిధ్యం కూడా లేదు.25-04-2018వ తారీఖున ఇవ్వబడిన తీర్పు ప్రకారం, అతను నిందితునికి వ్యతిరేకముగా నాన్ బెయిలబుల్ వారెంట్ సేవ ప్రక్రియ కొరకు కూడా చెల్లించలేదు, విచారణ కోర్టు ఫిర్యాదును కొట్టివేసింది మరియు నిందుతుని నిర్ధోషిగా ప్రకటించారు.ఆ తీర్పు వలన బాధతో, అప్పీలుదారు /ఫిర్యాదుదారు ప్రస్తుత అప్పీలుకు ప్రాధ్యానత ఇచ్చారు.

అప్పీలుదారు/ఫిర్యాదుదారు యొక్క గౌరవ న్యాయవాది శ్రీ.వి.ఈశ్వరయ్య వాదనలు మరియు ప్రతివాది నెం.2- రాష్ట్రం యొక్క గౌరవ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు విన్నాము.

ప్రతివాది నెం.1/నిందుతుని యొక్క గౌరవ న్యాయవాది హాజరు కాలేదు.రికార్డులో ఉన్న విషయాన్ని పరిశీలించాము.

ట్రయల్ కోర్టులో ఫిర్యాదుదారుకి ప్రాతినిధ్యం వహిస్తున్న న్యాయవాది హాజరు కోలేదు మరియు ప్రక్రియకు చెల్లించలేదు, ట్రయల్ కోర్టుచే ఫిర్యాదు కొట్టివేయబడినదని అప్పీలుదారు న్యాయవాది ప్రధానంగా సమర్పించెను.ట్రయల్ కోర్టుచే పి.డబ్ల్యు.1 యొక్క సాక్ష్యులను ఇప్పటికే రికార్డు చేసినందు వలన మరియు నిందితుని యొక్క క్రాస్-ఎగ్జామినేషన్ (ఎదరు పరీక్ష) పుర్తయినందు వలన, ట్రయల్ కోర్టు ఫిర్యాదును కొట్టివేసే బదులు సి.సి.నెం. 258/2017ను యోగ్యతపై పరిష్కరించవలసినదని, ఇంకా సమర్పించబడినది.

సిఆర్.పి.సి.యొక్క సెక్షన్ 256 కింద ఉన్న నిబంధనకు సంబంధించినంత వరకు, ఫిర్యాదుదారు యొక్క గైరు హాజరేని కోర్టు కనుగొంటే, ట్రయల్ కోర్టు నిందితుని నిర్ధోషిగా ప్రకటించవచ్చును, కొన్ని

కారణాల వల్ల తప్ప కొన్ని ఇతర తేదీలను విచారణను వాయిదా వెయ్యడానికి ఇది సరిపోతుందని మరియు సరైనదని భావిస్తుంది.

ఒప్పుకొన్నట్లుగా, కేసు యొక్క ప్రతివాదము సాక్ష్యం కోసం వస్తుంది.నిందితుని హాజరు కొరకు ట్రయల్ కోర్టు నిందుతునికి వ్యతిరేకముగా ఎన్.బి.డబ్ల్యు (నాన్ బెయిలబుల్ వారెంట్)లను జారీ చేసెను మరియు ఫిర్యాదుదారు ప్రక్రియ కొరకు చెల్లించాలి.ఫిర్యాదుదారు ప్రక్రియ కొరకు చెల్లించుటలో విఫలమైనందున , సిఆర్.పి.సి. యొక్క సెక్షన్ 256 కింద ఫిర్యాదు కొట్టివేయబడినది మరియు నిందుతుని నిర్ధోషిగా ప్రకటించారు.

ఫిర్యాదు తొలగింపు కోసం ట్రయల్ కోర్టు సిఆర్.పి.సి. యొక్క 204(4) కింద ఉన్న నిబంధనను కూడా ప్రారంభించింది.సిఆర్.పి.సి. యొక్క సెక్షన్-204 యొక్క క్లాజ్ (4), క్రింది విధముగా చదువుతుంది :" సెక్షన్ 204- ప్రక్రియ యొక్క సమస్య : (1) మరియు (3) ..................................

(4) ఎప్పుడైతే ప్రస్తుతానికిఅమలులో ఉన్న ఏదైనా చట్టం ద్వారాఏదైనా ప్రక్రియ-రుసుం (ఫీజు) లేక ఇతర రుసుం(ఫీజు)లు చెల్లించవలసినది, రుసుం చెల్లించే వరకు ఎటువంటి ప్రక్రియ జారీచేయబడదు మరియు సహేతుకమైన సమయంలో అటువంటి రుసుం (ఫీజు) చెల్లించపోతే,మేజిస్ట్రేట్ ఫిర్యాదును కొట్టివేయవచ్చును. "

ఈ సమయంలో, ట్రయల్ కోర్టుచే అనుమతించబడిన సవాలు చేసిన ఉత్తర్వు, ఏదైతే క్రింది విధముగా చదువుతుందో దాని తొలగింపు చట్ట ప్రకారమా కాదా అని కనుకొనేందుకు, సూచించడం సముచితం.

"తారీఖు: 25-04-2018:

ఫిర్యాదుదారు హాజరు కాలేదు, అతని తరపున ప్రాతినిధ్యం లేదు.కేసు దాటింది, సాయంత్రం 5.00 గంటల వరకు కోర్టు వేచి ఉన్నది. ఫిర్యాదుదారుడు హాజరుకాలేదు, ప్రాతినిధ్యం లేదు. ప్రక్రియ చెల్లించబడలేదు. కావున, సిఆర్.పి.సి. సెక్షన్లు 256, 204 (4) మరియు 235 (2) ల కింద ఫిర్యాదు కొట్టివేయబడినది. నిందితుని నిర్ధోషిగా ప్రకటించారు. నిందితుని బెయిల్ బాండ్లు రద్దు చేయబడతాయి. "

25-04-2018వ తారీఖు నాటి సవాలు చేసిన ఉత్తర్వును పరిశీలిస్తే, సిఆర్.పి.సి. యొక్క సెక్షన్ 204(4) కింద ఉన్న నిబంధనకు కట్టుబడి లేదని వెల్లడిస్తుంది. సహేతుకమైన సమయంలో ఏమైనా రుసుము చెల్లించని యడల, ఫిర్యాదు కొట్టివేయబడుతుందని సదరు నిబంధన చెబుతుంది.తక్షణ సందర్భములో, ఎప్పుడు ఎన్.బి.డబ్ల్యు జారీ చేయబడినది మరియు ఎప్పుడు రుసుము చెల్లించవలెనని ఆదేశించారో గౌరవ మేజిస్ట్రేట్ తన ఉత్తర్వులో ఏమి ప్రస్తావించలేదు.

అందువలన, సవాలు చేసిన ఉత్తర్వు గుప్తంగా ఉంది మరియు సిఆర్.పి.సి. యొక్క సెక్షన్ 204(4) కింద ఉన్న నిబంధన సమ్మతిని ప్రస్తావించదు.

మరోవైపు, ఫిర్యాదుదారు ఇప్పటికే పరిశీలించబడినాడు మరియు అతని సాక్ష్యం పి.డబ్ల్యు.1 గా రికార్డు చేయబడినది మరియు నిందితుని యొక్క గౌరవ న్యాయవాదిచే అతని క్రాస్-ఎగ్జామినేషన్ (ఎదురు పరీక్ష) జరిగింది.అందువలన, ప్రతివాది నెం.1/నిందితుని సాక్ష్యంను "నీల్" గా పరిగణించవలసి ఉంది మరియు రికార్డులో లభించే ఆధారాలను బట్టి ఉత్తర్వులు జారీ చెయ్యడం ట్రయల్ కోర్టుకు తెరచి ఉండిన ఏకైక దారి.అయినప్పటికి, చెప్పిన విధానాన్ని అనుసరించే బదులు, ప్రక్రియ చెల్లించబడనందు వలన ట్రయల్ కోర్టు ఫిర్యాదును కొట్టివేసింది.ప్రక్రియ గురించి వివరాలు కూడా ప్రస్తావించబడలేదుఅందువలన, ట్రయల్ కోర్టు జారీ చేసిన ఉత్తర్వును పక్కన పెట్టవలసిన బాధ్యత ఉంది.

తదనుగుణంగా, 25-04-2018వ తారీఖున సి.సి.నెం. 258/2017లో జారీ చేయబడిన సవాలు చేసిన ఉత్తర్వును పక్కన పెట్టి, ఈ క్రిమినల్ అప్పీలు అనుమతించబడినది. విషయాన్ని యోగ్యతపై పరిష్కరించవలసినదిగా ట్రయల్ కోర్టు నిర్ధేశించబడింది, మరియు సి ఆర్.పి.సి. యొక్క సెక్షన్- 204 కింద ఉన్న నిబంధన ప్రకారం ప్రక్రియ జారీ కొరకు ప్రక్రియ డిపాజిటును చేయవలసినదిగా అప్పీలుదారు / ఫిర్యాదుదారు నిర్ధేశించబడెను.

కొనసాగింపుగా, పెండింగ్ లో ఉన్న ఏ ఇతర పిటిషన్లు ఏదైనా ఉంటే మూసివేయబడతాయి.

**గుడిసేవ శ్యామ్ ప్రసాద్, న్యాయమూర్తి**

తేదీ.26.12.2018

గమనిక: ఒక వారంలో సిసిని జారీ చేయండి.